నేడు సీతాఫల్‌మండి చౌరస్తాలో మౌనదీక్ష

సికింద్రాబాద్, ఏప్రిల్ 28: లష్కర్ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో నేడు సీతాఫలమండి అంబేద్కర్ విగ్రహం వద్ద సాయంత్రం ఐదు గంటలకు పెహల్గాంలో జరిగిన ముష్కర దాడికి నిరసనగా మౌన దీక్ష చేపట్టనున్నట్లు లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు పవన్‌కుమార్‌గౌడ్, కార్యదర్శి సాదం బాలరాజ్ యాదవ్ సోమవారం తెలిపారు. మౌనదీక్ష అనంతరం ముష్కరుల దాడిలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ క్యాండిల్ ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. కావున పార్టీలకు, ప్రాంతాలకు, కుల మతాలకు అతీతంగా ప్రతిఒక్కరు పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

పార్సిగుట్టలో మృతదేహం కలకలం

ఉస్మానియా యూనివర్సిటీ: పార్సిగుట్టలోని ఎంఎన్‌ఆర్ బార్ ఎదురుగా ఉన్న ఓ పాడుబడిన ఇంట్లో మృతదేహం తీవ్ర కలకలం సృష్టించింది. వారసిగూడ సీఐ రమేష్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం రుక్కల శ్యాంసన్ రాజ్ (38) గతంలో ముషీరాబాద్‌లో ఉంటూ చాపల మార్కెట్లో పనిచేసేవారు. భార్య పిల్లలు వదిలేయడంతో మద్యానికి బానిసై రాత్రుళ్లు పార్సిగుట్ట ఫుట్‌పాత్‌పై పడుకునేవాడు. సోమవారం ఉదయం పాడుపడిన ఇంటిలో రక్తపు మడుగులో శ్యాంసన్‌ను చూసిన స్థానికులు పోలీసులకు తెలిపారు. రాడ్‌తో కొట్టి చంపినట్లు ప్రాథమికంగా తెలుసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

హర్ ఆర్ట్ గ్యాలరీ సందర్శించిన విద్యార్థులు

చిక్కడపల్లి, ఏప్రిల్ 28: ప్రముఖ కళాకారిణి డాక్టర్ కమలారావు సృష్టించిన 1200 అద్భుత హస్త కళాకతులతో ఏర్పాటుచేసిన హర్ ఆర్ట్ గ్యాలరీని సోమవారం ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ వర్సిటీయ విద్యార్థులు విద్యాభ్యాస నైపుణ్య ప్రక్రియలో భాగంగా సందర్శించారు. కళా రూపాల తయారీ విషయాలో మెలకువలు ఆడిగి తెలుసుకున్నారు. గ్యాలరీ మేనేజింగ్ ట్రస్టీ పీవీఎస్ ప్రసాదరావు, ప్రొఫెసర్ కె.భానురేఖ పాల్గొన్నారు. డాక్టర్ కమలాప్రసాదరావుకు విద్యార్థులు అభినందనలు తెలిపి సత్కరించారు.

సభ సక్సెస్.. శ్రేణుల్లో నూతనోత్సాహం

- ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్
- సభ సక్సెస్‌పై నాయకులు, కార్యకర్తలకు అభినందనలు తెలిపిన గులాబీ శ్రేణులు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్, ఏప్రిల్ 28: అన్నివర్గాల అండతో బీఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతమైందని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చారని, ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను ప్రదర్శించారని తెలిపారు. సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ సభ చూసిన తర్వాత కాంగ్రెస్ నేతల గుండెల్లో రైలు పరుగెత్తుతున్నాయని, తమ పార్టీకి వచ్చిన ప్రజాధరణ చూసి తట్టుకోలేక పోతున్నారని అన్నారు. ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకత ఉందనడానికి బీఆర్ఎస్ సభ విజయవంతమే కావడమే నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజలు భారీగా తరలివచ్చి విజయవంతం చేశారని అన్నారు. సభ విజయవంతానికి కృషి చేసిన పార్టీ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, స్వచ్ఛందంగా తరలివచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీడియా ఇన్‌చార్జి ముచ్చ కుర్తి ప్రభాకర్, శంకర్‌ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

గజ్జెల నాగేష్, పార్టీ సీనియర్ నాయకుడు, రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్

జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ ఉపాధ్యక్షుడు, కంటోన్మెంట్ బోర్డు

ముఠా జయసింహ బీఆర్ఎస్ యువ నాయకుడు

శ్రేణుల్లో నూతనోత్సాహం

కంటోన్మెంట్: ఎల్కతుర్తిలో నిర్వహించిన బీఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతం కావడంతో కంటోన్మెంట్ నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. బీఆర్ఎస్ రజతోత్సవ సభ మన ఇంటి పండగ అని, రాష్ట్రంలోని ప్రతిఒక్కరు తరలిరావచ్చారని పేర్కొన్నారు. సభ అనుకున్న స్థాయికి మించి విజయవంతం కావడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

బీఆర్ఎస్ లేకుండా తెలంగాణను ఊహించలేం

తెలంగాణ బానిస సంకెళ్లను తెంపి మనకు స్వేచ్ఛా స్వాతంత్రాన్ని సాధించిన పార్టీ బీఆర్ఎస్ అని పార్టీ సీనియర్ నాయకుడు, రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గజ్జెల నాగేష్ అన్నారు. చావు నోట్లో తలపెట్టి కేసీఆర్ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాదు, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను సంరక్షించింది బీఆర్ఎస్ పార్టీయేనని స్పష్టం చేశారు. పదేండ్లు తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడిపి దేశానికి దిక్సూచిగా నిలిపింది బీఆర్ఎస్ పార్టీ. పార్టీ లేకుండా తెలంగాణను ఊహించలేమన్నారు. వరంగల్‌లో జరిగిన రజతోత్సవ సభ విజయవంతం కావడంతో పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సహం నెలకొంది.

– గజ్జెల నాగేష్, రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్

ఇంతటి ప్రజానికాన్ని ఊహించలేదు

వరంగల్ రజతోత్సవ సభను విజయవంతం చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు. మొక్కవోని దీక్షతో కేసీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు కంటోన్మెంట్ నియోజకవర్గం నుంచి పెద్దఎత్తున తరలివచ్చారు. మేము అనుకున్న లక్ష్యానికి మించి ఇంతటి జనాన్ని చూసి మాకే ఆశ్చర్యం కలిగింది. వరంగల్ దూరం కావడంతో పరిధి మేర కార్యకర్తలను తరలించాలని పార్టీ అధిష్టానం ఆదేశించింది. అయినప్పటికీ ఊహించిన దానికంటే పెద్దమొత్తంలో కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తరలిరావడం చూస్తుంటే రానున్న రోజుల్లో గులాబీ జెండా రెపరెపలాడడం ఖాయం. కార్యకర్తల్లో ఫుల్ జోష్ కనిపిస్తుంది.

– జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ ఉపాధ్యక్షుడు, కంటోన్మెంట్ బోర్డు

కేసీఆర్ ప్రసంగం ఆలోచింపజేసింది

చిక్కడపల్లి: బీఆర్ఎస్ ఆదివారం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన రజతోత్సవ సభ విజయవంతం అయిందని అనుకున్నదాని కంటే బీఆర్ఎస్ శ్రేణులు ప్రజలు పెద్ద ఎత్తున సభకు తరలి వచ్చారని ఆ పార్టీ యువ నాయకుడు జయసింహ అన్నారు. సోమవారం గాంధీనగర్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముషీరాబాద్ నియోజకవర్గం నుంచి రజతోత్సవ సభకు విచ్చేసి, విజయవంతం చేసిన అశేష ప్రజానీకానికి, బీఆర్ఎస్ శ్రేణులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ శ్రేణులతో పాటు ప్రజలు స్వచ్ఛందంగా సభకు రావడం విశేషం అన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రసంగం అందర్నీ ఆకట్టుకుందని ఆలోచింప చేసిందన్నారు. సభను అడ్డుకోవడానికి ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రయత్నం చేసిన బీఆర్ఎస్ శ్రేణులు ప్రజలు సభకు విచ్చేసి విజయవంతం చేశారన్నారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే ప్రజలే ఆశాభావం వ్యక్తం చేస్తున్నారన్నారు.

– ముఠా జయసింహ బీఆర్ఎస్ యువ నాయకుడు

సీఎంఆర్ఎఫ్ సద్వినియోగం చేసుకోవాలి

సీఎంఆర్ఎఫ్ పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

బేగంపేట్, ఏప్రిల్ 28: ఆర్థిక సమస్యల కారణంతో వైద్యం విషయంలో నిర్లక్ష్యం చేయవద్దని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ కోరారు. సోమవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని కార్యాలయంలో ముగ్గురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన రూ.7 లక్షల ఆర్థిక సహాయం పత్రాలను అందజేశారు. అమీర్‌పేటకు చెందిన లత చికిత్స కోసం మాజీ కార్పొరేటర్ శేషుకుమారి సహకారంతో ఎమ్మెల్యే తలసానిని కలిసి విజ్ఞప్తి చేసింది. రూ.2 లక్షలు మంజూరు కాగా ఆమెకు అందజేశారు. సనత్‌నగర్ కు చెందిన హేమలతకు రూ.3 లక్షలు, సాత్వికకు రూ.2 లక్షల చొప్పున పార్టీ సనత్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి ఎమ్మెల్యేతో కలిసి లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అందజేశారు. సనత్‌నగర్, అమీర్‌పేట డివిజన్ల పార్టీ అధ్యక్షులు కొలన్ బాల్ రెడ్డి, హన్మంతరావు, అశోక్‌యాదవ్, నాయకులు ఖలీల్, శేఖర్, కూతురు నర్సింహ, బలరాం, వనం శ్రీనివాస్, జమీర్, వసీం, బాస లక్ష్మి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో న్యూ ఎరా విద్యార్థుల సత్తా

శ్రవణ్‌కుమార్ కళాశాల డైరెక్టర్

చిక్కడపల్లి, ఏప్రిల్ 28: ఇంటర్మీడియట్ ఫలితాల్లో సత్తా చాటిన చిక్కడపల్లి న్యూ ఎరా జూనియర్ కళాశాల విద్యార్థులు. ఈ సందర్భంగా సోమవారం ఆ కళాశాల డైరెక్టర్ , ప్రముఖ విద్యావేత్త శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నమని తెలిపారు. విద్యతో పాటు ఇతర రంగాలు రాణించే విధంగా తగిన విధంగావిధంగా ప్రోత్సాహం అందిస్తున్నామని తెలిపారు. తమ కళాశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని వెల్లడించారు. జూనియర్ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీలో ఎం.నూతన 466/470,బి. భవానీ 466,వెంకట రితేష్ 464,బి.ఆర్తి 464,బి.సిరి 461, సాధించారు. బైపీసీలో అర్జున్ 433/440, సీమా సదాఫ్ 421, కుల్సుమ్ ఖాటూన్ 416, ఎన్. అక్షిత 405, మహేక్ యునిస్సా 404, మార్కులు సాధించారు. ఎంఈసీలో యష్ అగర్వాల్ 481/500, జీషన్ అలీ 457, అన్షు చౌమల్ 457, పి.వివేక్ 454, సిఈసిలో పి.వసంత లక్ష్మి 488/500, కార్తీక్ భోంస్లే 482, విజయ్ కుమార్ 470, గణేష్ అగర్వాల్ 461, మార్కులు సాధించారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో కె. రక్షిత 992/1000, పి హర్షవర్ధన్ 984, మార్కులు సాధించారు. బైపీసీలో జి.తులసి 980, జహాబియా రహీన్ 955, ఎంఈసీలో జాన్వీ నాగ్‌పాల్ 975/1000, మమత కుమారి 970, ఎన్.నికిత 963, సీఈసీలో స్పందన 939, భూమికా రాథోడ్ 937, అంకిత కరణ్ 935 మార్కులు వచ్చాయి.

మేడే ఉత్సవాలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ నాయకులు నరసింహ పిలుపునిచ్చారు. అడ్డగుట్టలోని శ్రామిక భవనంలో మేడే గోడపత్రికను ఆవిష్కరించారు. నరసింహ మాట్లాడుతూ మేడే స్ఫూర్తితో కార్మికుల హక్కుల పరిరక్షణకై పోరాడుదాం అని ఆయన తెలిపారు. కార్మికులకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం విధానాలను అమలు చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు కంపల్లి శ్రీనివాస్, కొమురవెల్లి బాబు, రాములు, సత్యనారాయణ, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు. **– అడ్డగుట్ట, ఏప్రిల్ 28:**

బీఆర్ఎస్ నాయకుడు కర్ణ సంతాప సభ


కర్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే మఠా గోపాల్

ముషీరాబాద్, ఏప్రిల్ 28: బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సీహెచ్ కర్ణ సంతాప సభ సోమవారం ముషీరాబాద్‌లో జరిగింది. ముషీరాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే ముఠా గోపాల్ పాల్గొని కర్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన పార్టీ అభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జయేందర్ బాబు, కూతురు అరుణ, శ్రీహరి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

వీఎస్‌టీ కార్మికుల కోసం ఏసీ బస్సులు ప్రారంభం

ఏసీ బస్సులను ప్రారంభిస్తున్న యూనియన్ సలహాదారులు చంద్రశేఖర్, రాజు

చిక్కడపల్లి, ఏప్రిల్ 28: వీఎస్‌టీ కార్మికులకు గడిచిన ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మాజీ ఎంపీ, వీఎస్‌టీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు జి.సంజీవరెడ్డి దశలవారీగా అమలు చేస్తున్నారని వీఎస్‌టీ వర్కర్స్ యూనియన్ సలహాదారుడు ఆర్డీ చంద్రశేఖర్ తెలిపారు. కార్మికులు ప్రతిరోజు అజామాబాదులోని వీఎస్టీ నుంచి తూప్రాన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన కంపెనీకి వెళ్లి వచ్చేందుకు నూతనంగా ఏర్పాటు చేసిన ఐదు ఏసీ బస్సులను సోమవారం చంద్రశేఖర్, యూనియన్ సలహాదారుడు రాజుతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎల్డీ పాల్, చీఫ్ ఉపాధ్యక్షుడు జి.నాగేష్ ,డిప్యూటీ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్‌యాదవ్, నాయకులు ప్రభాకర్, నవీన్, రణధీర్‌రెడ్డి, విజయేందర్, సమద్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏసీపీ రమేష్

బొల్లారం, ఏప్రిల్ 28: సైబర్ నేరాలపై ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తిరుమలగిరి ఏసీపీ రమేష్ అన్నారు. తిరుమలగిరి రవికాలనీలో కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమంలో భాగంగా కాలనీవాసులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఏసీపీ రమేష్, తిరుమలగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏసీపీ రమేష్, సీఐ నాగరాజు మాట్లాడుతూ సీనియర్ సిటిజన్ల భద్రత, వ్యక్తిగత భద్రతపై అవగాహన కలిగి ఉండాలని, సైబర్ నేరస్థుల మోసాలలో పడకుండా జాగ్రత్త ఉండాలని సూచించారు. సైబర్ మోసాలకు గురైతే 100, 1930కి డయల్ చేయాలని తెలిపారు. అదేవిధంగా సెంట్రల్ లాక్, అలారం సిస్టం, సీసీటీవీ ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమములో బోర్డు నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మదా మల్లికార్జున్, కాలనీవాసులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పోతరాజు వెంకటేశ్వర్లుకు ఓయూ డాక్టరేట్

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ హిస్టరీ విభాగంలో పోతరాజు వెంకటేశ్వర్లు డాక్టరేట్ సాధించారు. డాక్టర్ పి.రమేష్ పర్యవేక్షణలో 'ద రోల్ ఆఫ్ మాదిగాస్ ఇన్ సపరేట్ తెలంగాణ మూమెంట్ 1969– 2014' అంశంపై పరిశోధన పూర్తి చేసి వెంకటేశ్వర్లు సమర్పించిన పరిశోధన గ్రంథాన్ని పరిశీలించిన ఓయూ ఎగ్జామినేషన్ బ్రాంచ్ అధికారులు ఆయనకు పీహెచ్‌డీ పట్టాను ప్రదానం చేస్తున్నట్లు ఒక ప్రకటన విడుదల చేశారు. సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండల కేంద్రానికి చెందిన వెంకటేశ్వర్లు ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్నారు. పీడీఎస్యూ, ఎమ్మార్పీఎస్ సంఘాల్లో పనిచేసిన ఆయన దళిత శక్తి వ్యవస్థాపక సభ్యుడిగా ఉన్నారు. తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 2014లో బీఎస్పీ తరపున పోటీ చేసి ఓడిపోయారు. ప్రస్తుతం ఆయన ఉప్పల్లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీ గా పని చేస్తున్నారు.

ఏడో రోజుకు చేరిన పార్ట్ టైం అసిస్టెంట్ ప్రొఫెసర్ల సమ్మె

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులు తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె సోమవారంతో ఏడో రోజుకు చేరింది. ఓయూ పరిపాలన భవనం గేటు ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన అని చెప్పబడుతున్న పాలనలో తరగతి గదిలో బోధించే యూనివర్సిటీ అధ్యాపకులు రోడ్ల పైకి వచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక ఏళ్లుగా వర్సిటీ యాజమాన్యం తమను శ్రమదోపిడీకి గురి చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీవో నంబర్ 21లో సైతం తమకు కనీస వెయిటేజ్ ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. తక్కువ వేతనానికి పనిచేసి, తమ విలువైన సమయాన్ని వెచ్చించిన పార్ట్ టైం అధ్యాపకులను రోడ్డు పాలు చేయాలని అధికారులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వెంటనే తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. సుదీర్ఘకాలం ప్రభుత్వాలు అధ్యాపక భర్తీ చేయనందునే ఇరెగ్యులర్ అపాయింట్మెంట్స్ నెలకొన్నాయని, ఆ సమస్యను పరిష్కరించే బాధ్యత ప్రభుత్వంపైనే ఉందని వివరించారు. ప్రభుత్వం బాధ్యతగా మెదులుకోవాలని హితవుపలికారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న హామీని పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. దానిని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

పేదలకు ఇంటి స్థలాన్ని కేటాయించాలి

అభివాదం చేస్తున్న రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

కవాడిగూడ, ఏప్రిల్ 28: గ్రేటర్ పరిధిలో అర్హులైన పేదలకు వంద గజాల ఇంటి స్థలం కేటాయించి ఇంటి పట్టాలు మంజూరు చేయాలని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేదలందరికీ ఇళ్ళస్థలాలు, ఇంటిని నిర్మించుకోవడానికి నిధులు మంజూరు చేస్తామని ఎన్నికల ముందు మ్యానిఫెస్టోలో చేర్చిన కాంగ్రెస్ పార్టీ వాటిని అమలు చేయకుండా ప్రభుత్వ స్థలాలను అమ్మేందుకు ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కాచవాని సింగారం, నట్టి అన్నారం, ఆర్.కె.నగర్ గ్రామం, ఘట్‌కేసర్ మండలం మేడ్చెల్‌జిల్లాలో 2003 నుంచి 2004 వరకు ఇచ్చిన మూడు వేల పట్టాలకు సర్వే నంబర్ 68లో వంద గజాల స్థలం కేటాయించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ గుడిసెవాసుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఇందిరాపార్కు వద్ద ధర్నా నిర్వహించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాకి రవి అధ్యక్షతన జరిగిన ధర్నా జరిగింది. ఎంపీ కృష్ణయ్య, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ నీల వెంకటేష్, ఎంఆర్పీఎస్ దక్షిణాది రాష్ట్రాల చైర్మన్ బి.ఎన్.రమేష్‌కుమార్ పాల్గొన్నారు. కృష్ణయ్య మాట్లాడుతూ గుడిసెవాసులకు పట్టాలు ఇచ్చి, స్థలాలు ఇవ్వకుండా మోసం చేసిందన్నారు. ఇళ్ళు లేని పేదలకు పంచాల్సిన ప్రభుత్వ స్థలాలను వేలం వేసి అమ్మే హక్కు ప్రభుత్వానికి ఎక్కడిదని నిలదీశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధర్నాలో బీసీ సంఘాల నాయకులు జి.మల్లేష్, సి.రాజేందర్, కుశల్‌కుమార్, అనంతయ్య, చిరంజీవులు, ఉమేష్‌యాదవ్, సతీష్, గుడిసెవాసులు భారీగా పాల్గొన్నారు.

ఆలయ శతాబ్ది ఉత్సవాలకు డిప్యూటీ మేయర్‌కు ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ: మెట్టుగూడలోని ఉమా మహేశ్వర సహిత వెంకటేశ్వర స్వామి ఆలయ శతాబ్ది ఉత్సవాలకు గ్రేటర్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డిలను నిర్వాహకులు ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా పూజ కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు, కాలభైరవ స్వామి ప్రాణ ప్రతిష్ట, ఆంజనేయస్వామి, నవగ్రహ పునః ప్రతిష్ట కార్యక్రమాలకు కూడా ముఖ్యఅతిథులుగా పాల్గొనాలని కోరారు.

సామాజిక సేవా దృక్పథంతో మిస్సెస్.. మిస్టర్ ఇండియా

అమీర్పేట్, ఏప్రిల్ 28: దేశ సరిహద్దు ప్రాంతాల ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు వీలుగా తమవంతు బాధ్యతగా అక్కడి ప్రభుత్వ ఆసుపత్రులు, పాఠశాలల అభివృద్ధికి నిధుల సేకరణకు పలు ఆర్మీ కుటుంబాల చేయూతతో మూడు రోజుల పాటు జరుగనున్న గ్లోరియస్ మిస్, మిసెస్ ఇండియా.. రాయల్ మిస్టర్ ఇండియా పోటీలు ప్రారంభమయ్యాయి. 29, 30వ తేదీల్లో సోమాజిగూడ ది పార్క్ హోటల్లో ఫ్యాషన్, ప్రతిభ, సామాజిక బాధ్యతల సమ్మేళన వివరాలను బేగంపేట్‌లోని ఐఏఎస్ ఆఫీసర్స్ ఇనిస్టిట్యూట్లో జరిగిన సమావేశంలో జేసీఐ (సికింద్రాబాద్), ఎస్ఎస్ క్రియేషన్స్ ప్రతినిధులు స్నేహల్, క్రాంతి, సబీనా, రిని, చతుర్వేది వెల్లడించారు.

10వ రోజుకు కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ల సమ్మె

ఉస్మానియా యూనివర్సిటీ: అన్ని వర్సిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ కాంట్రాక్ట్ అధ్యాపకులు చేస్తున్న నిరవధిక సమ్మె పదో రోజుకు చేరుకుంది. ఓయూ పరిపాలన భవనం ముందు ఉదయం నుంచి సమ్మెలో కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. పలువురు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీనికి సీఎం వెంటనే చొరవ తీసుకొని సమస్య పరిష్కరించాలని కోరారు. ధర్నాకు రిటైర్డ్ ప్రొ.వెంకట్ రాజయ్య, గిరిజన జేఏసీ నాయకులు డాక్టర్ రాజేష్‌నాయక్ సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో ధర్మతేజ, పరుశురాం, కుమార్, ఉపేందర్, విజేందర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, వినీతపాండే, కృష్ణవేణి, కవిత, కృష్ణయ్య, తిరుపతి పాల్గొన్నారు.

పహల్గాం మృతులకు గాంధీ వైద్యుల నివాళి

పహల్గాం మృతులకు నివాళిగా గాంధీ ఆస్పత్రిలో ర్యాలీ నిర్వహించిన వైద్యులు, సిబ్బంది

బన్సీలాల్‌పేట్, ఏప్రిల్ 28: కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన దాడిలో మృతి చెందిన వారికి గాంధీ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది నివాళులు అర్పించారు. ప్రభుత్వ వైద్యుల సంఘం, గాంధీ యూనిట్ ఆధ్వర్యంలో జరిగిన శాంతి ర్యాలీలో గాంధీ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ఇందిర, గాంధీ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజకుమారి, డిప్యూటీ డాక్టర్ సునీల్‌కుమార్, ఆర్ఎంఓ డాక్టర్ శేషాద్రి, ప్రభుత్వ వైద్యుల సంఘం గాంధీ యూనిట్ అధ్యక్షుడు డాక్టర్ భూపేందర్‌రాథోడ్, సభ్యులు పాల్గొన్నారు.

రిసాలబజార్‌లో..

రిసాలాబజార్‌లో క్యాండిల్ ర్యాలీ చేపట్టి నివాళులర్పించిన పరిషత్ సభ్యులు

బొల్లారం: రిసాలబజార్‌లో శాంతి యువ పరిషత్ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ చేపట్టారు. అధ్యక్షుడు అనిల్ జైన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదాన్ని తుద ముట్టించాలన్నారు. నాయకులు మార్కెట్ కమిటీ మాజీ

మారేడ్‌పల్లి: సికింద్రాబాద్ న్యూస్ పేపర్ హాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు సికింద్రాబాద్ క్లాక్‌టవర్ సర్కిల్‌లోని అమరవీరుల స్తూపం వద్ద అధ్యక్షుడు తమ్మిగొండ శ్రీనివాస్‌యాదవ్ నేతృత్వంలో కొవ్వొత్తుల ప్రదర్శనను నిర్వహించి, నివాళులుర్పించారు. హాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు సాయికుమార్, కె.పి.వెంకటేష్, రవి, చంద్రశేఖర్, సాయియాదవ్, ప్రేమ్, శ్రీరాములు, నరేష్, శంకు, సురేష్, శివాజీ, టి.రవి, ఎన్ఆర్ సాయిబాబా, ప్రభాకర్, సురేందర్, శ్రీనివాస్, గూటం ప్రవీణ్ పాల్గొన్నారు.

న్యూస్ పేపర్ హాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

తిరుమలగిరి బంజారానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ చేపట్టిన కాలనీవాసుల